# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కారిస్తాం

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**ధర్మఘంట, డిసెంబర్ 05,నకిరేకల్:**

నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కేతేపల్లి మండలం కాసనగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంచం ఆశోక్, బొప్పారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి దుర్గం శైలజ, గుడివాడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాచకొండ నాగమ్మ, ఇప్పలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మేకల రాజకుమారి – విక్రమ్ మరియు వార్డు సభ్యులకు మద్దతుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కారిస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని, ప్రజలందరికీ కనీసవసతులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ద్యేయమని, సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నేడు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చెఎర్మన్ గుత్తా మంజుల–మాధవ్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను కట్టంగూర్ మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, నేడు కట్టంగూర్ మండల కేంద్రంలోని ఎంఆర్ఎస్ పంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో పాలొని, ఎన్నికల్లో అనుసరించవలసిన



విధివిధనాలను తెలిపారు.

**బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు**

కట్టంగూర్ మండల పిఎసిఎస్ చెఎర్మన్ నూక సైదులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, నేడు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**చీకటిగూడెం నందు**

నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కోట విజయ – పూరచందర్ మరియు వార్డు సభ్యులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ చెఎర్మన్ గుత్తా మంజుల–మాధవ్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

**తాటికల్ నందు**

నకిరేకల్ నియోజకవర్గం నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా అజయ్, జెర్రీపోతుల వెంకన్న, జిల్లా శివకృష్ణ, జిల్లా శ్రీకాంత్, జిల్లా రవి, ఆర్లగడ్డగూడెం గ్రామానికి చెందిన నవీన్ రెడ్డి, ప్రవీణ్, కోటయ్య, శంకర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నేడు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో





చేరారు. ఈ సందర్భంగా రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మరియు వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు..

**చందుపట్ల నందు**

నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నర్సింగ్ సోమ్యేశర్, గెందిన కలమ్మ, శైలజ, శాంతమ్మ, సుశీల, నాగమ్మ, స్రవంతి, పార్వతమ్మ, తండు నాగరాజు, శిగ రాంమూర్తి, కోటేశ్, సంపత్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, నేడు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కాండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి, రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ మరియు వార్డు మెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలకు పైలెట్ ప్రాజెక్టుగా ఆయా గ్రామాలని ఎంపిక చేశామని, గ్రామంలో ఉన్న పెండింగ్








సమస్యల ప్రతి ఒక్కటి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రారంభోత్సవాలు

1). నకిరేకల్ పట్టణానికి చెందిన గండమల్ల నాగలక్ష్మి నేడు నూతనంగా ఏర్పాటు చేసిన కనకమహాలక్ష్మి లేడీస్ ఎంపోరియం షాపును ప్రారంభించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

2). కట్టంగూర్ పట్టణంలో నేడు నూతనంగా ఏర్పాటు చేసిన మథురమ్స్ హోటల్ ను ప్రారంభించి, శుభాకాంక్షలు తెలియజేశారు.















పోలింగ్ తేది : 11-12-2025 ఉ॥ 7-00 గం॥ల నుండి మ॥ 1-00 గం॥ వరకు ప్రచురణకర్త : కొలిపక రాంబాబు, బొగ్గవరపు సత్యం ప్రతులు : 60 శ్రీ లలితా ఆఫ్‌సెట్ ప్రింటర్స్, ఖమ్మం : 9949593914

